# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 72 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 11-6-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## ఢిల్లీలోనే మకాం వేసినా
# సీఎం రేవంత్



### పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి మంత్రి ఉత్తమ్

- మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు
- కొందరు మంత్రుల శాఖల మార్పుపైనా చర్చ
- కేసీ వేణుగోపాల్, ఖర్గేలతో సీఎం మంతనాలు

**హైదరాబాద్ జూన్ 10 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇకపోతే -మిగతా 2 లో




## నేడు కాళేశ్వరం కమిషన్
# ముందుకు కేసీఆర్



- మరోమారు కేసీఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు
- చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు
- భారీ కాన్వాయ్‌తో కేసీఆర్ హాజరయ్యేలా ప్లాన్

**గజ్వేల్ జూన్ 10 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భారీగా జనసమీకరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీఅయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య -మిగతా 2 లో



## 146 కోట్లకు
# భారత జనాభా..

- తగ్గిన ఫెర్టిలిటీ రేటు
- ఐక్యరాజ్యసమితి నివేదిక

**న్యూఢిల్లీ**
2025 సంవత్సరంలో భారత దేశ జనాభా 146 కోట్లకు చేరుకుంటుందని ఐక్యరాజ్యసమితి ఓ నివేదిక రిలీజ్ చేసింది. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ నిలుస్తుందని యూఎన్ డెమోగ్రాఫిక్ రిపోర్టులో తెలిపారు. దేశంలో పునరుత్పత్తి శాతం పడిపోయినట్లు ఆ రిపోర్టులో వెల్లడించారు. యూఎన్ఎఫ్‌పీఏ 2025 స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ -మిగతా 2 లో

## 11 ఏళ్లలో అవినీతి రహిత
# సమర్థ పాలన



### ప్రపంచ దేశాలు భారత్‌వైపు చూసేలా చేసిన మోడీ

- అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం
- 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకం విడుదల
- కార్యక్రమంలో మాట్లాడిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**విజయవాడ,జూన్ 10 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మోదీ నాయకత్వంలో.. ఈ 11సంవత్సరాలలో దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధి పథంలో ముందుకి దూసుకెళుతున్నాయని భారత ప్రధాని నరేంద్ర మోదీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశంసల జల్లులు కురిపించారు. దేశ ప్రజల కోసం ఆయన అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించారని అన్నారు. విజయవాడ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దేశంలో బీజేపీ ప్రభుత్వం సాధించిన విజయాలను మాట్లాడుతూ.. -మిగతా 2 లో


## హైకోర్టులో
# హరీష్ రావుకు ఊరట

- ఎన్నికల పిటిషన్‌ను కొట్టేసిన కోర్టు




**హైదరాబాద్,**
తెలంగాణ హైకోర్టులో మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఊరట లభించింది. ఆయనపై వేసిన ఎన్నికల పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఎన్నికల అఫిడవిట్‌లో హరీశ్‌రావు సరైన వివరాలు ఇవ్వలేదని గతంలో చక్రధర్ గౌడ్ వేసిన పిటిషన్‌ను -మిగతా 2 లో

## ఏడాదిన్నరలో 60 వేల
# ప్రభుత్వ ఉద్యోగాలు



- బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం
- తెలంగాణలో పెట్టుబడులతో షైవా గ్రూప్ భాగస్వామి
- రూ.2,125 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూ
- ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్,జూన్ 10 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చూపించే ప్రభుత్వం అని ఐటీ- శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దని, తెలంగాణకు వచ్చే పెట్టుబడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోందని, -మిగతా 2 లో



## ఆషాఢ బోనాలకు
# 20 కోట్లు విడుదల

- శాఖల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలి
- హైదరాబాద్‌కు పేరు తెచ్చేలా బోనాల నిర్వహణ
- అధికారులతో మంత్రులు పొన్నం, కొండా సురేఖల సమీక్ష

**హైదరాబాద్,**
నగరంలో ప్రసిద్ధి చెందిన ఆషాఢ పండుగ బోనాల ఉత్సవాలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో బోనాల ఉత్సవాలపై మంగళవారం అన్ని విభాగాల అధికారులతో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్లఉ సమీక్షించారు. బోనాల పండుగ కోసం ప్రభుత్వం రూ. 20 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా గత ఏడాది బోనాల పండుగ జరుపుకున్నామని, ఒకటి రెండు చోట్ల ఇబ్బందులు తలెత్తాయని.. ఈ సారి ఎలాంటి -మిగతా 2 లో

## పాక్ ఉగ్రవాద చర్యలను
# ఏమాత్రం సహించం

- ఇలాగే కొనసాగితే పాక్‌లో చొచ్చుకు వెళ్లి దాడి చేస్తాం
- విదేశాంగ మంత్రి జై శంకర్ ఘాటు హెచ్చరికలు



**బ్రసెల్స్,**
ఉగ్రదాడులతో రెచ్చగొడితే పాకిస్థాన్ లోపలకు చొచ్చుకెళ్లి మరీ భారత్ దాడులు చేస్తుందని విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ దాయాది దేశాన్ని మరోమారు హెచ్చరించారు. పహల్గాం వంటి పాశవిక ఉగ్రదాడులకు టెర్రరిస్టు సంస్థలు, వారి నేతలు పాల్పడితే దెబ్బకు దెబ్బ తీస్తామని -మిగతా 2 లో



# రాబోయే మూడురోజులు భారీ వర్షాలు..!

- అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

**హైదరాబాద్,జూన్ 10 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మంగళవారం మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే, ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిపిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ -మిగతా 2 లో

# ఢిల్లీలోనే మకాం వేసిన సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసుకుంటాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయంకు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు అధిష్టానానికి నివేదించారు. అలాగే మంత్రుల పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం, న్యాయం సహా పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తనకు విద్యుత్తు లేదా విద్యాశాఖ ఇవ్వాలని వివేక్ కోరుతున్నారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద విద్యుత్ శాఖ ఉంది. త్వరలో కొన్ని కార్పొరేషన్ చైర్మన్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు– తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు– తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ– సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశుసంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు– తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసినట్టు– సమాచారం. అయితే, వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు– జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు–.. మంత్రివర్గంలో స్థానం దక్కుతుందని ఆశించి నిరాశ చెందిన వారి ప్రభావమెంత వారిని శాంతింపజేయడం ఎలా అనే అంశాలపై కూడా కేసీ, రేవంత్ రెడ్డి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో మరో ముగ్గురికి అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన వారికి ఈసారి చోటు– కల్పిస్తామనే నమ్మకం కలిగించాలని రేవంత్ రెడ్డికి కేసీ సూచించినట్టు తెలిసింది. అలాగే.. ప్రస్తుతం కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారి వ్యవహారశైలి, పనితీరు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నట్టు– సమాచారం. ఈ నేపథ్యంలో ఒకరిద్దరి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు– కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఉత్తమ్‌కు పిలుపు రావడంతో అనుమానలు బలపడుతున్నాయి. ఉత్తమ్ నీటిపారుదలతో పాటు పౌరసరఫరాల శాఖ నిర్వహిస్తున్నారు. దీంతో ఆయన శాఖల్లో మార్పులు జరగవచ్చని అంటున్నారు.

## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు– ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ– అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండడంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు– సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు– సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు– చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. ఇప్పటికే ఈటెల, హరీష్‌లతో విచారణ ముగిసింది.

## 146 కోట్లకు భారత జనాభా..

(మొదటి పేజీ తరువాయి)

రిపోర్టులో ఈ విషయాన్ని తెలిపారు. లక్షల సంఖ్యలో జనం ఫెర్టిలిటీ లక్ష్యాలను అందుకోవడం లేదని ఆ రిపోర్టులో చెప్పారు. ఇది నిజమైన సంక్షోభంగా మారుతోందని, దీనికి గల కారణాలు కూడా భిన్నంగా ఉన్నాయని, శృంగారం.. కాంట్రాసెప్షన్, ఫ్యామిలీ అంశాల్లో అవగాహన మారడం వల్ల ఈ సమస్య తలెత్తినట్లు ఆ రిపోర్టులో తెలిపారు.

# 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్ధ పాలన

(మొదటి పేజీ తరువాయి)

గత 11 సంవత్సరాల్లో భారతదేశం అనేక రంగాల్లో అసాధారణ పురోగతి సాధించిందని స్పష్టం చేశారు.' ఒక్క రూపాయి అవినీతి జరిగిందని ఏ రాజకీయ పార్టీ కూడా ఆరోపణలు చేయలేదని, నీతి నిజాయితీతో ఒక సమర్ధవంతమైన నాయకత్వంతో మోదీ పాలన కొనసాగుతోందన్నారు.. ప్రపంచ దేశాలు సైతం భారత దేశం వైపు చూసేలా మోదీ పాలన సాగుతోంది. అన్ని సామాజిక వర్గాల వారికి పెద్దపీట వేసి పాలన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపట్టిన అనేక పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు జరిగేలా ప్రణాళికలు ఉంటున్నాయి. కరోనా సమయంలో పేద ప్రజలు ఎవరు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో రేషన్ అందించారు. 4 కోట్ల ప్రజలకి ఇళ్లు కట్టించారు. మౌలికంగా అనేక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. అలాగే మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఇంకా బీజేపీ నేతలు దేశ అభివృద్ధికి మోడీ పాలన ఎంత కీలకమైందో వివరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం మీద ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని, ఇది దేశ ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. పేద, అణగారిన వర్గాలకు పెద్దపీట వేసేలా మోడీ పాలన ఉందని అన్నారు. రైతులు, యువత, మహిళలు ఈ నాలుగు ప్రధాన విభాగాల అభివృద్ధి కోసమే ప్రతి కార్యక్రమం రూపకల్పన చేశారని అన్నారు. భారతదేశం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, ఇటీవలే 4 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. పన్నుల వ్యవస్థలో సమగ్ర మార్పులు చేసి, జీఎస్టీ ద్వారా 'వన్ నేషన్ వన్ ట్యాక్స్' లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. 2014లో 6.91 కోట్ల పన్నులు కట్టే వారు ఉండగా, ఇప్పుడు 15.66 కోట్లకు పెరిగిందని వివరించారు. అలాగే మోడీ ప్రభుత్వం రైతుల కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని తెలుపుతూ.. వ్యవసాయ బడ్జెట్ 25,633 కోట్ల నుంచి 1.33 లక్షల కోట్లకు పెరిగిందని, 82 శాతం వరకు గిట్టుబాటు ధరలు పెరిగినట్లు వెల్లడించారు. 11 కోట్ల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏటా నేరుగా రైతు అకౌంట్ లోకి నగదు అందిస్తామని అన్నారు. అలాగే ఉగ్రవాదం విషయంలో జీరో టాలరెన్స్ పాలసీ అనుసరిస్తున్నామని చెప్పారు. పఠాన్ కోట్ సర్జికల్ స్ట్రయిక్ పహల్గావ్ దాడి, ఆపరేషన్ సింధూర్ వంటి చర్యలు భారత్ శక్తిని చాటిచెప్పినట్టు– పేర్కొన్నారు. బ్రహ్మోస్, బ్రహ్మాస్త్రం వంటి సామర్థ్యాలు దేశ రక్షణను మరింత బలంగా తీర్చిదిద్దాయని అన్నారు. మరోవైపు దేశంలో అమృత్ భారత్ పథకం కింద 1300 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తుండగా.. 1.46 లక్షల కి.మీ. జాతీయ రహదారులు, 7.7 లక్షల కిమీ గ్రామీణ రహదారులు నిర్మించామని చెప్పారు. రైల్వే బడ్జెట్ 29,056 కోట్ల నుంచి 2.42 లక్షల కోట్లకు పెరిగిందని, 136 వందే భారత్ రైళ్లు ప్రారంభించామని వివరించారు. ఇక ఉడాన్ స్కీం ద్వారా సామాన్యులకూ విమానయానాన్ని అందుబాటులోకి తెచ్చామని, 2014లో 71 విమానాశ్రయాలు ఉండగా.. ఇప్పుడు 159కి పెరిగినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 26 ఆఒఒః÷ూ ఆసుపత్రులు ఇప్పటికే పనిచేస్తుండగా, మరో 15 నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. బేటీ– బచావో – బేటీ– పఢావో, దీన్ దయాళ్ ఉపాధ్యాయ విద్యుత్ యోజన, ఆర్టికల్ 370 రద్దు, 140 శాటిలైట్‌ల ప్రయోగం, చంద్రుడి దక్షిణ ధృవాన్ని చేరటం వంటి చర్యలు మోడీ ప్రభుత్వం సామాజికంగా, శాస్త్రీయంగా దేశాన్ని ముందుకు నడిపించిందని అన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రం గురించి మాట్లాడుతూ.. 2014లో లాభాల్లో ఉన్న రాష్ట్రం, మోడీ విధానాలను పాటించకపోవడంతో ఇప్పటికి 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమికి ప్రజలు మంచి విజయాన్ని అందించారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశానికి సుపరిపాలన, ధృడమైన నాయకత్వంతో మంచి పాలన అందిస్తున్నారని ఉద్ఘాటించారు.

## హైకోర్టులో హరీష్ రావుకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

కొట్టివేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలో బీఆర్ఎస్ నుంచి హరీశ్‌రావు, కాంగ్రెస్ నుంచి హరికృష్ణ, బీఎస్పీ నుంచి చక్రధర్ గౌడ్ పోటీ చేశారు. అయితే ఈ ఎన్నికల్లో గెలిచిన హరీశ్‌రావు అఫిడవిట్‌లో పూర్తి సమాచారం వెల్లడించకుండా రహస్యంగా ఉంచారని చక్రధర్ గౌడ్ పిటిషన్ దాఖలు చేశారు. తన కుమారుడి వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై తాజాగా మరోసారి విచారణ చేపట్టిన హైకోర్టు.. దాన్ని కొట్టివేసింది. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులపై కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిసారించాలని సూచించారు. అక్రమ కేసులకు భయపడేది లేదని.. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ నయవంచనను ఎండగట్టి తీరుతామని హెచ్చరించారు. ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

## పాక్ ఉగ్రవాద చర్యలను ఏమాత్రం సహించం

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. బహిరంగంగా పాక్ ఉగ్రవాదులకు శిక్షణను ఇస్తూ వారిని భారత్‌పైకి ఉసిగొల్పుతున్నారని, దీనిని ఇకముందు సహించేది లేదన్నారు. పహల్గాం ఉగ్రదాడికి జవాబుగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన నెల రోజుల అనంతరం యూరప్‌లో జైశంకర్ పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా బెల్జియం, లక్సంబర్గ్‌లో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎంతో మంది అమాయకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులకు బహిరంగంగానే పాకిస్థాన్ శిక్షణ ఇస్తూ, వారిని ఇండియాపైకి ఉసిగొలుపుతోందని కేంద్రమంత్రి దుయ్యపట్టారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. భారత్‌పై దాడులకు ఉగ్రవాదాన్ని ఒక సాధనంగా పాకిస్థాన్ మార్చుకుందని, ఇదే రెండు దేశాల మధ్య సమస్యలకు దారితీస్తోందని చెప్పారు. పాక్‌తో గత నెలలో యుద్ధం చెలరేగడానికి దారి తీసిన పరిస్థితులు ఇప్పటికీ అలాగే ఉన్నాయా? అనే ప్రశ్నకు జైశంకర్ బదులిచ్చారు. ఉగ్రవాదంతో ఉద్రిక్తతలు పెంచడానికే వాళ్లు కట్టుబడి ఉంటే ఆ పరిస్థితులు ఉన్నట్టేనని ఆయన సమాధానమిచ్చారు. యుద్ధం సందర్భంగా జరిగిన నష్టంపై కేంద్రమంత్రిని ప్రశ్నించగా.. సంబంధిత అధికారులు ఇందుకు సిద్ధంగా ఉన్నప్పుడు వెల్లడిస్తారని చెప్పారు. ఉగ్రవాదం అనేది ఏ రెండు దేశాలకో సంబంధించిన అంశంగా చూడరాదని, ప్రపంచ సమస్యగానే చూడాలని అన్నారు. ఈ సమావేశంలో బెల్జియం విదేశాంగ మంత్రి మాక్సిమ్ ప్రెవోట్ సైతం పాల్గొన్నారు.

## ఆషాఢ బోనాలకు 20 కోట్లు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలు లేకుండా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వీఐపీ మూమెంట్‌లో తొక్కిసలాటలు జరుగుతున్నాయని, అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు– చెప్పారు. జోగినీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. గతంలో జరిగిన దానికంటే ఇంకా మంచిగా బోనాల ఉత్సవాలు జరపాలని అనుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ చెప్పారు. సరస్వతి పుష్కరాలు కూడా అద్భుతంగా నిర్వహించామని.. పక్క రాష్ట్రాల భక్తులు కూడా ఎంతో అభినందించారని అన్నారు. అధికారులు సమన్వయంతో ఉండి డ్యూటీ చేయాలని.. సంయమనం పాటించాలని కోరుతున్నామన్నారు. భక్తులతో దురుసుగా ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ దర్శనం చేయించాలన్నారు. గత ఏడాది బోనాల సమయంలో పొన్నం ప్రభాకర్ వీడియో వైరల్ అయిందని.. ఈసారి ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారి తొలి బోనంతో బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. గోల్కొండ జాతర, బల్కంపేట ఎల్లమ్మ తల్లి వార్షిక కల్యాణోత్సవం, లష్కర్, లాల్ దర్వాజ బోనాలు, అమ్మవారి అంబారి ఊరేగింపు, రంగం కార్యక్రమాలు అన్ని సక్రమంగా జరిగేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈసారి బోనాలకు ప్రభుత్వం రూ. 20 కోట్లు– విడుదల చేసిందన్నారు. నూతన దేవాలయాలు యాడ్ అయ్యాయి కాబట్టి ఇంకో 10 శాతం ఫండ్స్ రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎండోన్మెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ చెక్కులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలన్నారు. డ్యూటీ లా కాకుండా ప్రతి ఒక్కరు అమ్మవారి ఆజ్ఞతో సేవ చేస్తున్నామని అనుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం జరగాలని కోరుకుంటు–న్నట్లు– మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ ఏడాది తొలి బోనం జూన్ 26న చారిత్రాత్మక గోల్కొండ కోటలో ప్రారంభం కానుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. తర్వాత వరుసగా బల్కంపేట ఎల్లమ్మ, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు జరగనున్నాయి. బోనాల పండుగను రాష్ట్ర గౌరవానికి మారు పేరుగా మార్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే రూ. 20 కోట్లు– కేటాయించింది.

## ఏడాదిన్నరలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి షైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుందని తెలిపారు. తెలంగాణలో షైవా గ్రూప్ భాగస్వామిగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. షైవా గ్రూప్, టారానిస్ క్యాపిటల్ కలిపి రాష్ట్రంలో రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమన్నారు. తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఏడాదిన్నరలో రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. ప్రభుత్వంపై నమ్మకంతో పెట్టు–బడిదారులు ముందుకు వస్తున్నారన్నారు. యువత మన ఆస్తి.. వారిలో నైపుణ్యాలు నింపేందుకు స్కిల్ యూనివర్సిటీ– ఏర్పాటు– చేశామని తెలిపారు. రాష్ట్రం అవకాశాల గని.. ఆవిష్కరణలకు, అవకాశాలకు, ప్రతిభకు కేంద్రమని పేర్కొన్నారు. అంతర్జాతీయ భాగస్వాములను రాష్ట్రం ఆకర్షిస్తోందన్నారు. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు కుదిరాయని, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. 'తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి శైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుంది. 13 వందల కోట్లతో బయోటెక్ సంస్థ పెట్టుబడులు పెడుతున్నారు. ఐదు సంస్థల్లో 2100 కోట్లు–, 5 వేల మందికి ఉపాధి కలగనుంది. సాంకేతిక పరమైన కొత్త ఆవిష్కరణలకు ప్రభుత్వం పెట్టుబడి దారులకు సహకారం అందిస్తుంది. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి అడుగు నుంచే విమర్శలు చేస్తున్నారు.

## రాబోయే మూడురోజులు భారీ వర్షాలు..!

(మొదటి పేజీ తరువాయి)

జనగాం సిద్ధిపేట యాదాద్రి భువనగరి, రంగారెడ్డి హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40–50 కిలోమీటర్ల వేగంతో జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. బుధవారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వికారాబాద్ మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 40–50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. గురువారం వికారాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో తేలిక నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్ జిల్లా కుబీర్ 7.2, కామారెడ్డి జిల్లా మద్నూర్‌లో 7, నర్సాపూర్ (జీ)లో 6.8, ఆదిలాబాద్ అర్బన్‌లో 6.7 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.

## 2025 జూన్ 11, బుధవారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
మాసం: జ్యేష్ఠమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
తిథి
ప్రతిపద: జూన్ 10, ఉదయం 11:35
నుండి జూన్ 11, ఉదయం 11:11 వరకు
ద్వితీయ: జూన్ 11, ఉదయం 11:11
నుండి జూన్ 12, ఉదయం 11:07 వరకు
నక్షత్రం
మూల: జూన్ 10, సాయంత్రం 6:01
నుండి జూన్ 11, రాత్రి 8:31 వరకు
పూర్వాషాఢ: జూన్ 11, రాత్రి 8:31 నుండి
జూన్ 12, రాత్రి 10:55 వరకు
సూర్యోదయం -సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:45
సూర్యాస్తమయం: సాయంత్రం 6:46
చంద్రోదయం -చంద్రాస్తమయం
చంద్రోదయం: మధ్యాహ్నం 3:11
చంద్రాస్తమయం: రాత్రి 10:56 (సుమారు)
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: 4:08 AM - 4:56 AM
అభిజిత్ ముహూర్తం: 11:49 AM - 12:41 PM
అమృతకాలం: రాత్రి 7:06 - 8:53 PM
అశుభ సమయాలు
రాహుకాలం: 12:15 PM - 1:52 PM
యమగండం: 7:22 AM - 8:59 AM
గులికకాలం: 10:37 AM - 12:15 PM
దుర్ముహూర్తం: 11:22 AM - 12:14 PM, 2:01 PM - 2:54 PM
వర్జ్యం: సాయంత్రం 7:06 - 8:53 PM

## నిరుపేదలైన విద్యార్థులకు ఉత్తమ విద్య తో పాటు నాణ్యమైన భోజన వసతి కల్పిస్తున్నాము

-ప్రధానోపాధ్యాయులు గణేష్



**వనపర్తి,జూన్ 10 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి చిట్యాల వారి ఆధ్వర్యంలోన ప్రధానోపాధ్యాయులు కె. గణేష్ కుమార్, ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు పావనం చంద్రశేఖర్, ఉపాధ్యాయ బృందాలతో ఈరోజు జూన్ 10 బడిబాట సందర్భంగా గ్రామ పెద్దలతోన సమావేశమై ప్రధానోపాధ్యాయులు గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ బడులు నిరుపేద విద్యార్థులకు విద్యను అందించడంలో ముందున్నాయి అన్నారు, నాణ్యమైన భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ దుస్తులను అందిస్తున్నాం అన్నారు, కావున మీ పిల్లలను వేల వేల ఫీజులు కట్టి ప్రైవేట్ బడులలో చదివించొద్దన్నారు, ఇంగ్లీష్ మీడియంను కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టింది కావున మీ పిల్లలు తప్పకుండా ప్రభుత్వ బడుల్లోనే చదివించాలని ఈరోజు బడిబాట సందర్భంగా ఆయన వారితో అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరదాచారి, బూరోజు గిరిరాజాచారి, సిద్దిరవి, జితేందర్ చారి, సతీష్, సుచరిత, శోభ, శిరీష, సుమిత్ర,భాగ్యమ్మ పాల్గొన్నారు.

## ఆందోల్ కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నేనుంటా త్రిష దామోదర్

**ఆందోల్ జూన్ 10 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆందోల్ నియోజకవర్గం లో ని కాంగ్రెస్ నాయకులు కు కార్యకర్తలకు, యువ నాయకులకు, ప్రతి ఒక్కరికి,ఏ ఆపద వచ్చినా ప్రతి గ్రామంలో ప్రతి గడపగడపకు నేను తోడుగా ఉంటానని త్రిష దామోదర్ తెలిపారు అక్క అని పిలిస్తే వెంటనే స్పందించి త్రిష దామోదర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న ఆందోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

## అన్నదాతల వద్దకే తరలివచ్చిన రైతు శాస్త్రవేత్తలు

-ఈదులపల్లి గ్రామపంచాయతీలో అన్నదాతలకు అవగాహన కార్యక్రమం
-అవగాహన సదస్సులో రైతులకు పలు సూచనలు చేసిన రైతు శాస్త్రవేత్తలు

**షాద్ నగర్, జూన్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** సమస్త ప్రజలకు ఆహారాన్ని అందించాలనే సదుద్దేశం గల రైతులకు పంటలు పండించే విధానంలో, పంట నష్టం జరగకుండా, తను పండించిన పంట పాడు కాకుండా, పంటలు నష్టం వాటిల్లకుండా ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. అలాంటి రైతన్నలకు మేలు చేయడానికి రంగారెడ్డి జిల్లా,నందిగామ మండలం, ఈదులపల్లి గ్రామపంచాయతీలో అన్నదాతల అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రైతు వద్దకే శాస్త్రవేత్తలు డాక్టర్ భారతి, డాక్టర్ రాకేష్, అనూష పాల్గొని రైతులకు పంట పండించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై,పంటలు పండించే విధానంపై తగిన పలు సూచనలు చేశారు.అవి తక్కువ యూరియా వాడండి- సాగు ఖర్చును తగ్గించండి, అవసరం మేరకు రసాయనాలు వినియోగించండి - నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడండి, రశీదులను శుభ్రపరచండి- కష్టకాలంలో నష్టపరియారని పొందండి, సాగు నీటిని ఆదా చేయండి - భవితరాలకు అందించండి, పంట మార్పిడిని పొందండి- సుస్థిర ఆదాయాన్ని పొందండి, చెట్లను పెంచండి- పర్యావరణానికి కాపాడండి రైతులకు అద్భుతమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఈదులపల్లి గ్రామపంచాయతీ సెక్రెటరీ చెన్నయ్య, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగిడి జన్మదిన వేడుకలు..

పాల్గొన్న నారోజు కుమారస్వామి చారి



**ఎల్బీనగర్,జూన్ 10( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ గంగిడి మనోహర్ రెడ్డి జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో సన్మానించి బీజేపీ ఓబీసీ రాష్ట్ర నాయకులు నారోజు కుమారస్వామి చారి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుమార స్వామి మాట్లాడుతూ మీ భవిష్యత్తు మరింత శోభాయమానంగా, ఉన్నతంగా, మీరు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి, సమున్నతంగా, సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సంతోషంగా వుండాలని ఆశిస్తూ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకుంటూ నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తూ ఉండాలని కోరుకుంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిది యాస అమరేంధేర్ రెడ్డి. ఓబీసీ జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ మండల అధ్యక్షుడు రాజేందర్ నాయక్ జిల్లా నాయకులు పందుల రాములు గౌడ్ .గ్యార గోపాల్ . మండల్ ప్రధాన కార్యదర్శి చాపల వెంకటేష్ . ఎస్సి మోర్చా అధ్యక్షులు చెల్లం శంకర్ అంబాలా రమేష్ గౌడ్ ,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్‌రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

**కొల్లాపూర్,జూన్ 10 (నీలిగిరి ఎక్స్‌ప్రెస్)** చిన్నంబావి మండల పరిధిలోని గూడెం, బెక్కెం గ్రామాల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ఘనంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్వాతంత్ర భారతదేశానికి మార్గదర్శకంగా నిలిచే రాజ్యాంగాన్ని రచించారని, ఆయన కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, అవకాశాల విలువలను ప్రతి పౌరుడు గౌరవించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో మతోన్మాద శక్తులు రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి మనువాదాన్ని అమలు చేయాలని చూస్తున్నాయన్నది అందరికీ అర్థమయ్యేలా ఆయన ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ



రాహుల్ గాంధీ నేతృత్వంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ప్రారంభించడం ద్వారా ప్రజల హక్కులను కాపాడే పుణ్య కార్యానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టిందన్నారు. ఈ యాత్ర ద్వారా మతోన్మాద శక్తులను ఎదుర్కోవాలని, ప్రజల్లో రాజ్యాంగ విలువలపై అవగాహన పెంచాలని మంత్రి పిలుపునిచ్చారు. బెక్కెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని స్వయంగా నీళ్లతో శుభ్రపరిచిన మంత్రి, యువత విగ్రహాలు ఏర్పాటు చేయడమే కాదు, జాతీయ నాయకుల విగ్రహాలను ప్రతిరోజూ శుభ్రంగా ఉంచుకోవాలి అని తెలిపారు. నాయకుల సందేశాలను ప్రజల్లో విస్తృతంగా వ్యాప్తి చేయాలని ఆయన యువతకు సూచించారు. తెలంగాణ సాధించిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, ప్రజా సంక్షేమానికి దూరంగా ఉందని మంత్రి జూపల్లి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తుంటే,ప్రతిపక్షాలు ఓర్వలేక ప్రతిరోజూ కుట్రలు పన్నుతూ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి ప్రయత్నిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీలను విజయవంతం చేశారు.

## మున్సిపల్ కార్యాలయంలో హెల్త్ క్యాంపు



**కల్వకుర్తి, జూన్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో పని చేసే పారిశుధ్య కార్మికులకు, సిబ్బందికి, నీటి సరఫరా సిబ్బందికి మంగళవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్,సిబ్బంది, వైద్యులు,ఆశా వర్కర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరాటే బెల్టు ప్రధానయదేవరకొండలో ఘనంగా నిర్వహణ

**దేవరకొండ,జూన్ 10 నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



జేకే ఏ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో బెల్ట్ అవార్డు సెర్మని ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో మాస్టర్స్ విద్యార్థులకు బెల్టులు అందజేశారు దేవరకొండ ప్రాంతంలో కరాటేకు మంచి ఆదరణ ఉందని ముఖ్య అతిథులు తెలియజేశారు కరాటే ద్వారా ఆత్మరక్షణ మాత్రమే కాకుండా మానసిక ప్రశాంతత కూడా పెరుగుతుందని దేవరకొండ కొండమల్లేపల్లి ఎస్సైలు రవ్వ కోటేష్ అజ్మీర రమేష్ మౌనిక పేర్కొన్నారు జేకే ఏ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో బెల్ట్ అవార్డు సెర్మని సోమవారం స్థానిక పిపిఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సైలు రవ్వ కోటేష్ అజ్మీర రమేష్ మౌనిక ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యతో పాటు ఇతర నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంత అవసరమో వివరించారు ఆర్కే ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలను చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కరాటే స్కూల్ గేమ్స్ ద్వారా జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతో విద్యార్థులు ముందుకు సాగాలని తెలిపారు చిన్నారుల ప్రదర్శనను తిలకించి శుభాకాంక్షలు తెలియజేశారు ఏకాగ్రత ద్వారా విజయాలు సాధించవచ్చని బాలికలకు కరాటే ఎంతో దోహదం చేస్తుందని స్పష్టం చేశారు .

## గ్రామ గ్రామాన ఎంఆర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**దేవరకొండ, జూన్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఎంఆర్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల సంస్థాగత నిర్మాణం కోసం ముదిగొండ గ్రామంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. స్థానిక హరిజనవాడలో నిర్వహించిన ఈ సమావేశానికి ఎంఆర్పీఎస్ దేవరకొండ మండలం ఇంచార్జ్ బొజ్జ చిన్న మాదిగ ముఖ్య అతిథిగా హాజరై, జులై 7న గ్రామ గ్రామాన ఎంఆర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎంఆర్పీఎస్ గద్దెలు నిర్మించి, నూతన దిమ్మల నిర్మాణం చేపట్టాలని దేవరకొండ మండల ప్రజలకు సూచించారు. ఎంఎస్పి దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ మారుపాక గోపాల్, ఎంఎస్ఎఫ్ ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్, కొత్తమ్ శేఖర్ మాదిగ, ముదిగొండ సిద్దు మాదిగ, కొత్తం సాయి మాదిగ, కొత్తం వీరేశం మాదిగ, గుర్జిగాల రవి, బిక్షపతి బాలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పత్తిపాక ఎక్స్ రోడ్ దగ్గర మంత్రివర్యులు అడ్లూరు లక్ష్మణ్ కు ఘన స్వాగతం కాంగ్రెస్ కార్యకర్తలు



**ధర్మారం, జూన్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ధర్మారం మండలం పత్తిపాక X రోడ్డు వద్ద మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి పెద్దఎత్తున స్వాగతం పలికిన ధర్మారం మరియు పెగడపెల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు , అనంతరం మంత్రిగారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేశారు.

## లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో చేపట్టే మెగా హెల్త్ శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షులు లయన్ పసుల లక్ష్మారెడ్డి




**కేశంపేట, జూన్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కేశంపేట మండలం లేమామిడి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు కీర్తిశేషులు పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, కీర్తిశేషులు గోగు దేవకమ్మ, కీర్తిశేషులు గోగు వెంకట్ రెడ్డి ల జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన మెగా హెల్త్ శిబిరాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ మెగా వైద్య శిబిరంలో డాక్టర్ వి. దామోదర్ రెడ్డి, సివి. వెంకటరెడ్డి, డాక్టర్ ఇ, కృష్ణ డాక్టర్ల బృందంచే మధుమోహ లయన్ సంపత్, కంటి వైద్యులు ఎం. చంద్రశేఖర్ ల ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహించారు. సుమారు 400 మందికి ఆరోగ్య పరీక్షలు మధుమోహ, కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి,క్యాంప్ చైర్మన్ లయన్ పి.అంజి రెడ్డిలు క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి దోనాదుల మహేష్, జిల్లా చైర్మన్లు కే. రామ్ రెడ్డి, జూలూరు లింగయ్య, కండె. ఓంకారం, జూనూరి రమేష్, లయన్ సభ్యులు కొండల్ రెడ్డి, పాండురంగారెడ్డి, సంపత్, సురేందర్ రెడ్డి, బి. అంజిరెడ్డి, పిఆర్ఓ పాషా, గోగు జగత్ రెడ్డి, కారుర్ జగత్ రెడ్డి, మన్మధ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప్పు సత్తయ్య జన్మదిన వేడుకలు...

-అమ్మానాన్నల అనాధ శరణాలయంలో 600 మందికి రెండు పూటల అన్నదాన కార్యక్రమం...
-పలువురి అభినందన...



**చౌటుప్పల్, జూన్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రిటైర్డ్ ప్రొఫెసర్ ఉప్పు సత్తయ్య సారు జన్మదిన సందర్భంగా దాదాపు 600 మంది హెూం లెస్ వాళ్లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వివరాల్లోకి వెళితే చౌటుప్పల్ పరిధిలోని అమ్మానాన్నల అనాధాశ్రమం లో ఉంటున్న మతిస్థిమితం లేక అనాధాశ్రమంలో ఉంటున్న వారందరికీ మధ్యాహ్న భోజనాన్ని మరియు రాత్రి భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఉప్పు సత్తయ్య సారు తన జన్మదినం ను పురస్కరించుకొని 600 మంది అనాధలకు మధ్యాహ్న భోజనాన్ని మరియు రాత్రి భోజనాన్ని ఏర్పాటు చేయడాన్ని పలువురు అభినందలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఉప్పు సత్తయ్య సార్ మాట్లాడుతూ తన పుట్టినరోజును పురస్కరించుకొని 600 మంది మతిస్థిమితంతో ఇల్లు వాకిలి వదిలిపెట్టి న వారిని, అనాధలను అమ్మానాన్నల అనాధ శరణాలయానికి తీసుకువచ్చి సేవ చేయడం చాలా గొప్ప విషయమని ఆ సంస్థను అభినందించారు. వాళ్లందరికీ తన జన్మదినాన్ని పురస్కరించుకొని రెండు పూటలా భోజనాన్ని ఏర్పాటు చేసి కడుపు నింపినందుకు ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.

అన్నివేళలా మీతో పాటు ఉంటుంది

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

## కె.టి.ఆర్ సమక్షంలో రావుల పుట్టినరోజు వేడుకలు



**వనపర్తి జూన్ 10 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):**

బి.ఆర్.ఎస్ పార్టీకేంద్ర కార్యాలయం,తెలంగాణ భవన్ హైదరాబాద్ నందు మాజీ ఎంపీ,మాజీ ఎం.ఎల్. ఎ, రాష్ట్ర బి.ఆర్.ఎస్ ప్రధాన కార్యదర్శి రావుల.చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.ఆర్ సమక్షంలో ఘనంగా నిర్వహింపబడ్డాయి కె.టి.ఆర్ కేక్ తినిపించి శాలువాతో ఘనంగా సన్మానించారు. కె.టి.ఆర్ మాట్లాడుతూ రావుల నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని వారి రాజకీయ అనుభవం పార్టీకి ఉపయోగపడాలని కోరారు.కేంద్ర కార్యాలయములో పార్టీ కార్యక్రమాలు సమన్వయం చేస్తూ తన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు.ఏం.ఎల్.ఏలు,ఏం.ఎల్. సిలు,పార్టీ నాయకులు రావులకు శు భాకాంక్షలు తెలియజేశారు.

## మెనూ ప్రకారం స్వచ్ఛమైన భోజనం

-వంట విధానంలో శుభ్రతను తప్పక పాటించాలి
-వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని








**వనపర్తి,జూన్ 10 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారము స్వచ్ఛమైన భోజనము తయారు చేయడం కొరకు వంట విధానంలో శుభ్రతను పాటించాలని వనపర్తి జిల్లా విద్యాధికారి ఎండి అబ్దుల్ ఘని అన్నారు. గురువారం రోజు వనపర్తి కేజీబీవీ పాఠశాలలో జిల్లాలోని అన్ని కేజీబీవీలకు యు ఆర్ ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న వంట మనుషులకు కొత్త మెనూ పై రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన కేజీబీవీ గోపాల్పేట్, గణపురంనకు చెందిన కృష్ణవేణి, శశిధ, ప్రశాంతి ల చేత జిల్లాలోని వివిధ పాఠశాలలో పనిచే స్తున్న వంటవారికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగాపాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన భోజనం కొత్త విధానాన్ని ప్రవేశపెట్టం గురించి వంట మాస్టర్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పరిశీలించడానికి వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని తాను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన వంట విధానాలను పరిశీలించి, ప్రతి పాఠశాలలో పిల్లలకు ప్రభుత్వ మెనూ ప్రకారం కొత్త విధానాన్ని అమలు చేయాలని, వంటల్లో శుభ్రతను పాటించి విద్యార్థులకు స్వచ్ఛమైన భోజనమును అందించాలని ఆయన తెలిపారు.

## మీ మాటలే మీ పిల్లల నమ్మకాలు..





-"నువ్వు బాగా చదవకపోతే దెబ్బలు తప్పవు"
-"పక్కింటి అబ్బాయి ఐఐటీలో చేరాడు, నువ్వేం సాధించావ్?"
-"నీవల్ల బంధువులు అందరిలో తలదించుకున్నాం"
-"అన్నను/ తమ్ముడ్ని చూసి నేర్చుకో"
-తల్లిదండ్రులు చాలా మామూలుగా మాట్లాడే ఈ మాటలు పిల్లల మనసులో ఎలాంటి ముద్ర వేస్తున్నాయో చాలామందికి తెలియదు.

పుట్టినప్పటినుంచి ఏడేళ్ల వరకు పిల్లల మెదడు త్వరగా అభివృద్ధి చెందుతుంది. ఈ వయసులో పిల్లలకు తీవ్రమైన గ్రహణశక్తి ఉంటుంది. కానీ తర్కం పరిమితంగా ఉంటుంది. అందువల్ల తల్లిదండ్రుల మాటల్ని అక్షరాలా నిజమని భావిస్తారు. ప్రశ్నించకుండా నమ్మేస్తారు. అవే వారి కోర్ బిలీఫ్స్ గా మారతాయి. అవే వారి వ్యక్తిత్వం, ఆత్మగౌరవం, సంబంధాల తీరు, జీవిత ఆలోచనల ధోరణికి పునాది వేస్తాయి. అందుకే తల్లిదండ్రులు తరచూ ఉపయోగించే ఈ మామూలు మాటల వెనుక ఉన్న మానసిక ప్రభావాలను తెలుసుకుందాం. అలాగే వాటికి ప్రత్యామ్నాయాలను కూడా. ఎలా మాట్లాడితే పిల్లల్లో సానుకూల భావన ఏర్పడుతుందో, వారి వ్యక్తిత్వం వికసిస్తుందో నేర్చుకుందాం.

### 1. "చదవకపోతే దెబ్బలు పడతాయి"

ఇది పిల్లల్లో చదువు పట్ల భయాన్ని పెంపొందిస్తుంది. చదువును శిక్షగా భావించడం ప్రారంభిస్తారు. ఇది మెదడులో భయానికి సంబంధించిన భాగాలు యాక్టివేట్ అవ్వడానికి దారితీస్తుంది. దీని వల్ల పిల్లలు చదవడాన్ని ఆత్మవిశ్వాసంతో కాకుండా తప్పించుకోవాల్సిన బాధ్యతగా భావిస్తారు. ఫలితంగా వారు పాఠశాల, పుస్తకాలు, ఉపాధ్యాయుల పట్ల భయాన్ని పెంచుకుని, వాటికి దూరంగా ఉండేందుకు ప్రయత్నిస్తారు.

అందుకే బెదిరించకుండా 'ఈ విషయం నేర్చుకుంటే నీ కలల్ని చేరుకోవడంలో ఉపయోగపడుతుంది. నీకు ఏదైనా అర్థం కాకపోతే నాకు చెప్పు. నీకు సాయపడేందుకు నేనున్నా" అని భరోసా ఇవ్వండి. పిల్లల్లో చదువుపట్ల సహజమైన ఆసక్తి పెరుగుతుంది. ఇది దీర్ఘకాలంలో చదువులో విజయానికి దారితీస్తుంది.

### 2. "తమ్ముడ్ని చూసి నేర్చుకో"

పోలికలు చూపించడం వల్ల పిల్లల్లో అసూయ, స్వీయనింద, తల్లిదండ్రులపై కోపం, తమ్ముడిపై ద్వేషం వంటి సంక్లిష్టమైన భావోద్వేగాలు ఏర్పడతాయి. ఇది తోబుట్టువుల మధ్య సంబంధాలను దెబ్బతీస్తుంది. అంతేకాక, తల్లిదండ్రుల ప్రేమను గెలుచుకోవాలంటే తమ్ముడిని మించాలనే తప్పుడు నమ్మకాన్ని తీసుకొస్తుంది. ఇది ఇద్దరి మధ్య ఆరోగ్యకరమైన బంధాన్ని కాకుండా దూరాన్ని పెంచుతుంది.

"తమ్ముడు తమ్ముడే, నువ్వు నువ్వే. ఎవరి శైలి వారిదే. నువ్వు నీ మార్గంలో గొప్పవాడివి. దాన్ని మరింత ప్రతిభావంతంగా ఉపయోగించు" అని చెప్పి చూడండి. అది పిల్లల్లో అభిమానం, గౌరవం, వ్యక్తిత్వంపై నమ్మకాన్ని పెంపొందిస్తుంది.

### 3. "పక్కింటి అబ్బాయి ఐఐటీలో చేరాడు. నువ్వేం చేస్తున్నావు?"

ఇలా మాట్లాడటం వల్ల పిల్లలు తమ విజయాన్ని ఇతరుల విజయాలతో పోల్చుకుంటారు. తమ ఇష్టానికి అనుగుణంగా కాకుండా, ఇతరుల మాదిరిగా అవ్వడమే లక్ష్యమవుతుంది. తల్లిదండ్రుల గౌరవాన్ని పొందలేకపోతే "నేనెందుకూ పనికిరాను" అనే భావన బలపడుతుంది. తాను సక్సెస్ సాధిస్తేనే పేరెంట్స్ ప్రేమిస్తారని భావిస్తారు. దీంతో వారితో మానసికంగా దూరమవుతారు..

అందుకే పిల్లల్ని ఎప్పుడూ ఇతరులతో పోల్చకూడదు. "ప్రతి ఒక్కరి ప్రయాణం వేరే ఉంటుంది. నువ్వు నీ స్వంత బలాలతో ఎదగగలవు" అని చెప్పి చూడండి. ఇది పిల్లల్లో 'నా పయనానికి విలువ ఉంది' అనే నమ్మకాన్ని నాటుతుంది. తమ బలాలు ఏమిటో గమనించడంలో నిమగ్నమవుతారు.

### 4. "నీవల్ల బంధువుల్లో తలదించుకుంటున్నాం"

ఈ వాక్యం తల్లిదండ్రుల బాధను వ్యక్తం చేస్తుందనుకోవచ్చు. కానీ పిల్లల మనస్సులో ఇది అసలైన ప్రేమను కోల్పోయామన్న భావన కలిగిస్తుంది. తప్పు చేశామనే ఫీలింగ్ కన్నా 'నేను చెడ్డవాడిని' అనే కోర్ బిలీఫ్ ను ఏర్పరుస్తుంది. తమను తాము విలువలేనివారిని భావించి, తమను తాము నాశనం చేసుకునే దిశగా వెళ్లే ప్రమాదం ఉంది. కొంతమంది పిల్లలు తల్లిదండ్రుల ప్రేమ కోసం ప్రయత్నించడం మానేస్తారు. వారికి వ్యతిరేకంగా ప్రవర్తించవచ్చు. "నీ మంచి ఎవరికీ గుర్తుండదు. ఒక్క తప్పు చేస్తే చాలు, నీ ఐడెంటిటీని తుడిచేస్తారు" అనే కండిషనింగ్ ఏర్పడుతుంది.

"నీ ప్రవర్తన ఈసారి తగినది కాకపోయినా, నువ్వు చెడ్డవాడివి కాదని నాకు తెలుసు" అని చెప్తే చాలు. తాము తప్పు చేసినా తమ వ్యక్తిత్వం విలువైనదే అనే విశ్వాసం నిలుపుకుంటారు. తప్పును సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తారు. తల్లిదండ్రుల ప్రేమ స్థిరంగా ఉందన్న నమ్మకం వల్ల వారు భయపడకుండా తమ భావాలను పంచుకోవడానికి సిద్ధంగా ఉంటారు.

వ్యాసకర్త
చెరుకు జంగయ్య గౌడ్



# ప్రతి మంగళవారం రైతు వేదికల్లో నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-భూ భారతి రైతు సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి,జూన్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ద్వారా నిర్వహించే రైతు నేస్తం వ్యవసాయ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మండలం కంచిరావు పల్లి గ్రామ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతు నేస్తం 57వ ఎపిసోడ్ లో రైతులు సేంద్రీయ ఎరువులు ఏ విధంగా తయారు చేసుకోవచ్చు, సేంద్రియ ఎరువును ఏవిధంగా ఉపయోగించాలి వాటి వల్ల రైతులకు కలగే లాభాలు ఏంటి అనేది వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. అదేవిధంగా వివిధ రకాల పంటల సాగు, మెళుకువలు, రైతుల సందేహాలను విని నివృత్తి చేశారు. ఇంత మంచి కార్యక్రమాన్ని రైతులు ప్రతి మంగళవారం రైతు వేదికకు వచ్చి సద్వినియోగం చేసుకొని పంటల సాగు పై అవగాహన పొందాలని సూచించారు. రైతు వేదికల్లో నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం ద్వారా సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తుందని అందువల్ల రైతులు దొడ్డు రకం వడ్లు కాకుండా సన్న రకం వడ్లు మాత్రమే పండించాలని సూచించారు. అంతకు ముందు కంచిరావు పల్లి గ్రామంలోని మహేశ్వర ట్రేడర్స్ విత్తనాల షాపును కలెక్టర్ తనిఖీ చేశారు. ట్రేడర్ లైసెన్స్ కాపీ, స్టాక్ రిజిస్టరు పరిశీలించారు. స్టాక్ లో ఉన్న విత్తనాలను పరిశీలించి రైతులకు ఎంత ధరకు అమ్ముతున్నారని ప్రశ్నించారు. ఎరువుల నిల్వలను సైతం పరిశీలించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుకొని సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవని సీడ్స్ వరి విత్తనాలు 30 కిలోల బ్యాగు ఉంటుందని, బ్యాగు కు రూ. 1200 చొప్పున అంటే కిలో రూ. 40 చొప్పున అమ్ముతున్నట్లు ట్రేడర్ వివరించారు. అనంతరం షాకాపూర్ గ్రామ రైతు వేదికలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును కలెక్టర్ సందర్శించారు. ఏ గ్రామంలో రెవెన్యూ సదస్సు ఎప్పుడూ నిర్వహించనున్నారో ముందే ప్రజలకు సమాచారం ఇవ్వడం, గ్రామంలో టామ్ టామ్ చేయించడం జరుగుతుందని అందువల్ల భూ సమస్యలు ఉన్న రైతులు వేరే ప్రాంతాల్లో ఉన్నా బంధువులు వారికి ఫోన్. చేసి పిలిపించుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించారు. భూ సమస్యలు ఏమున్నా నిర్ణీత నమూనా దరఖాస్తులోనే ఇవ్వాలని, రైతులకు కాకుంటే ఫారం నింపేందుకు రెవెన్యూ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా అర్థం చేసుకొని అవసరమైన వాటికి సదస్సులోనే అందరిముందు పంచనామ చేసి నోటీసులు జారి చేశాక నెల రోజుల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. మరికొన్ని అక్కడే పరిష్కారం అవుతాయన్నారు. అందువల్ల ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్డిఓ సుబ్రమణ్యం, డి. టి నందకిశోర్, ఆర్.ఐ. రాఘవేంద్ర , మండల వ్యవసాయ అధికారి షేక్ మున్నా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.
**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.
చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# బాగ్ అంబర్ పేట్ డివిజన్ బిజెపి పధాన కార్యదర్శిగా నియమితులైన ఏడెల్లి బాలకృష్ణ [బాలు]



**అంబర్పేట్,జూన్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** బాగ్ అంబర్ పేట్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శిగా లిఏడెల్లి బాలకృష్ణ (బాలు) నియమితులయ్యారు.లిఇదిలా ఉండగా గతంలో భరత్ నగర్ పోలింగ్ బూత్ ప్రధాన కార్యదర్శి, అధ్యక్షులుగా, బిజెపి యువ మోర్చా లో డివిజన్ కార్యవర్గ సభ్యులుగా రెండు పర్యాయాలు, ఉపాధ్యక్షులుగా రెండు పర్యాయాలు, నగర బీజేవైఎం కార్యవర్గ సభ్యులుగా రెండు పర్యాయలు, డివిజన్ బీజేవైఎంగా అధ్యక్షులుగా రెండు పర్యాయాలు బాధ్యతలు నిర్వహించి ఎంతోమంది కొత్త యువకులను పార్టీలోకి జోడించి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ ఎన్నో కార్యక్రమాలను ఏడెల్లి బాలకృష్ణ నిర్వహించారు. ఆయన సేవలను గుర్తించి డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శిగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి నియమించడం పట్ల హర్షం బాలు హర్షం వినిపించారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ నా సేవలను గుర్తించి తనకు ఇచ్చిన ఈ బాధ్యతకు కచ్చితంగా పార్టీని బలోపేతం చేస్తానని తెలియజేస్తూ మాజీ కృష్ణ యాదవ్, మాజీ నగర బీజేపీ అధ్యక్షులు ఎన్ గౌతమ్ రావు, బిజెపి నగర అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి, సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్, బిజెపి డివిజన్ అధ్యక్షులు నాగరాజు చారి కి కృతజ్ఞతలు తెలియజేసారు. రాబోవు రోజుల్లో పార్టీని మరింత బలోపితం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం తెచ్చే దిశగా పనిచేస్తాము అన్ని కార్యక్రమాలను విజయవంతం చేస్తామని పార్టీలో కొత్త వాళ్లను జోడించి పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఏడెల్లి బాలకృష్ణ తెలియజేయడం జరిగినది.

# బల్మూర్ మండలం లోని వివిధ గ్రామాల్లో భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ





**అచ్చంపేట,జూన్ 10( నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకము పేద ప్రజలందరికీ పక్కా ఇల్లు ఉండాలని లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ నిర్మాణ,లబ్ధిదారులకు ప్రొసిడింగ్ అందజేసి ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం ప్రారంభించిన టి పి సి సి ఉపాధ్యక్షుడు మరియు అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్ల ఇవ్వాలని లక్ష్యంతో పనిచేస్తుందని అచ్చంపేట నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వ దేయమని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్మూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, జిల్లా నాయకులు కాశన్న యాదవ్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్, ప్రకాష్ రెడ్డి మోహన్ రెడ్డి పోలిశెట్టిపల్లి గ్రామ అధ్యక్షులు పరమేష్, అంజి, మురళి, అధికారులు స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జైల్ సింగ్ నగర్ బస్తి వాసులకు కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ...



**ఫిల్మ్ నగర్, జూన్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఫిలింనగర్ జైల్ సింగ్ నగర్ బస్తి నివాసి కురువ మునెమ్మ, రాములు దంపతుల కుమార్తె విజయ కు కళ్యాణ లక్ష్మి చెక్కు మంజూరు అయింది. ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆదేశాల మేరకు కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరు అయింది. ఈ సందర్భంగా జైల్ సింగ్ నగర్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఈ యొక్క కార్యక్రమంలో జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరి రమేష్, ఆకుల రాజు, బస్తీ అధ్యక్షులు పోతుల మల్లేష్, గద్దల ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

# ఖైరతాబాద్ లో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**- పాల్గొన్న ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ సంగీత యాదవ్, మామిడి నరసింహారావు...**




**ఖైరతాబాద్, జూన్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలోని 155 మంది కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు అందజేస్తూ వాళ్ళ కుటుంబంలో వెలుగులు నింపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సంగీత యాదవ్, మామిడి నరసింహారావు, భారతీయ నాయక్ షరీఫ్ మహేందర్ బాబు, రాములు నాయక్ పలువురు నాయకులు లబ్ధిదారులు తదితరులు హాజరయ్యారు.

# పెంచిన బస్ చార్జీలను తగ్గించాలి

**- దారమాని గణేష్**



**కల్వకుర్తి, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాత్రికిరాత్రి ఆర్టీసీ బస్సు చార్జీలను పెంచిన తీరు ప్రజావ్యతిరేకమని, ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని జాగృతి జిల్లా అధ్యక్షులు దారమాని గణేష్ డిమాండ్ చేశారు. మంగళవారం కల్వకుర్తిలో విలేకరులతో మాట్లాడిన ఆయన, "గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు అధిక చదువుల కోసం పట్టణాలకి వెళ్లాల్సిన పరిస్థితిలో ఉన్నారు. అలాంటి సమయంలో బస్సు పాస్ రుసుములు, సాధారణ చార్జీలు పెంచడం విద్యార్థులకు, పేదలకు భారంగా మారింది" అని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి మరియు టిఆర్ఎస్వి తరపున బస్సు ఛార్జీల పెంపును తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేసిన గణేష్, "ప్రజాపాలన పేరిట ప్రజలనే మోసం చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఖండిస్తాం. బస్సుల సంఖ్య పెంచకుండా, చార్జీలు పెంచడం అన్యాయమని ప్రజలు గట్టిగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది" అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో పేద విద్యార్థుల చదువుల కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి ఉన్నత విద్యకు దారులు వేసినట్లు గుర్తు చేస్తూ, "ప్రభుత్వ పాఠశాల స్థలంలో విద్యార్థుల అవసరాలకు బదులుగా జిమ్‌లు పెట్టడం అప్రయోజక చర్య. ఇది గ్రామీణ విద్యార్థుల మీద నీరసం కలిగించే చర్య" అని విమర్శించారు. తక్షణమే బస్ ఛార్జీల పెంపును రద్దు చేయకపోతే, తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని దారమాని గణేష్ హెచ్చరించారు.

# నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధి

**- ఎంపీ రఘునందన్ రావు**




**నాగర్‌కర్నూల్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దేశ అభివృద్ధి నరేంద్ర మోదీ నాయకత్వంలో కొత్త దిశగా పరుగులు పెడుతోందని, పేదల సంక్షేమం, సేవా సుపరిపాలనకు ఆయన పాలన నిలువెత్తు నిదర్శనమని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని లారీ గార్డెన్‌లో బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ "గత 11 నెలలుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, తీసుకున్న సంస్కరణాత్మక నిర్ణయాలు ప్రజల మద్దతును పొందాయి. దేశ ప్రజలు మోదీ పాలనపై విశ్వాసం చూపుతున్నారు. వికసిత భారత్ అమృత కాలంలో సేవా సుసంపన్న పాలనను అనుసరిస్తూ, దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంలో మోదీ నేతృత్వం విశేషం" అని తెలిపారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, బీజేపీ జిల్లా అధ్యక్షులు వేముల నరేంద్ర రావు, మాజీ ఎంపీ రాములు, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, మహిళా నేతలు తదితరులు హాజరయ్యారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఇంగ్లీష్ మీడియం చదువు.

-బడిబాట కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండల ఎంఈఓ టి.మనోహర్.
-బడి బాట కార్యక్రమానికి విశేష స్పందన.
-ప్రభుత్వ పాఠశాలలో చేరుతున్న విద్యార్థులు.
-రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా సొంత డబ్బులతో వాహనంతో మైక్ ద్వారా విస్తృత ప్రచారం.



**ఫరూఖ్ నగర్, జూన్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇంగ్లీష్ మీడియం అనుభవజ్ఞులైన క్వాలిఫైడ్ టీచర్లతో బోధన కొనసాగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరు కూడా తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపవద్దని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన కొనసాగుతుందని విశాలమైన తరగతి గదులలో ప్రశాంత వాతావరణంలో విద్యాబోధన ప్రత్యేక తరగతులతో పాటు వ్యక్తిగత శ్రద్ధ ప్రభుత్వము ఉచిత పాఠ్యపుస్తకాలు రెండు జతల యూనిఫాం ఉచిత మధ్యాహ్న భోజనం మనోవికాసాభివృద్ధికి సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్ సౌకర్యం పుస్తకాలు ఇలా ప్రభుత్వము మౌలిక వసతుల కల్పనతో పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు కృషి చేస్తుందని కాబట్టి ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులు లక్షల రూపాయల అప్పులు చేసుకొని ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వ పాఠశాలలో సైతం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో తెలుగు ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తున్నామని అన్నారు మంగళవారం నాడు ఫరూఖ్ నగర్ మండలంలోని కంసాన్ పల్లి చించోడు చౌలపల్లి కిషన్ నగర్ హాజీపల్లి పీర్లగూడెం వాచ్యతండ కర్ణంకుంట తండా గిరాయిగుట్ట తండాలో గ్రామ గ్రామాన బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా సొంత డబ్బులు వెచ్చించి ప్రత్యేక వాహనంతో బడిబాట కార్యక్రమం ప్రచారాన్ని విస్తృతంగా కొనసాగిస్తున్నారు బడిబాట కార్యక్రమంలో సుమారు 71 మంది విద్యార్థులు వివిధ గ్రామాల్లో ప్రైవేటు పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరారు ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ రసూల్ ఉపాధ్యాయ సంఘాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నగరంలో గాడి తప్పిన ప్రభుత్వపాలన.

-నేటికీ ఇందిరమ్మ కమిటీలు లేకపోవడం సిగ్గుచేటు
-సమస్య చెప్పుకుందాం అంటే అధికార పార్టీ నాయకుడే లేడు
-ఇంచార్జ్ మంత్రి ఉన్నా లేనట్టే -సిపిఐ



**కరీంనగర్, జూన్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కరీంనగర్ నగర ప్రజలకు తమ సమస్యలు వెల్లవించుకుందామంటే దిక్కులేని దుస్థితి ఉందని అధికార పార్టీ ప్రజాప్రతినిధి కరీంనగర్లో లేకపోవడం వల్ల ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని దుస్థితి ప్రజలు ఎదుర్కొంటున్నారని కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజు ఒక సంయుక్త ప్రకటనలో అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ కమిటీలు, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాస్ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంటే కరీంనగర్ నగరంలో మాత్రం మొద్దు నిద్రలో అధికార పార్టీ ఉందని వారు విమర్శించారు. ప్రజలు సమస్యలు చెప్పుకోవాలంటే ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని దుస్థితి కరీంనగర్ నగరంలో నెలకొందని వారు ఆరోపించారు. సంక్షేమ పథకాలు ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక, రాజీవ్ యువ వికాస్ ఎంపిక ఏమాత్రం జరగడంలేదని ఇది చాలా దుర్మార్గమని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నగరంలో మాత్రం దశ దిశ లేకుండా పోయిందని ప్రజా సమస్యలు పట్టించుకునే నాథుడే కరువైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా ఉన్న ఉత్తమ కుమార్ రెడ్డి ఏదో తూతూ మంత్రంగా వచ్చి అధికారుల సమావేశాలు ఏర్పాటు చేసి వెళ్లిపోతున్నాడు తప్ప ప్రజా సమస్యలు ఫిర్యాదులను ఏమాత్రం పట్టించుకోవడంలేదని కరీంనగర్ నగరాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని ఆక్రోషం వ్యక్తం చేశారు. గతంలో స్మార్ట్ సిటీ పనుల్లో జరిగిన అవినీతిపై అధికార పార్టీ నేతలు విచారణ జరిపించడంలో విఫలం చెందారని వెంటనే గత మేయర్ సునీల్ రావు, పాలకవర్గం చేసిన స్మార్ట్ సిటీ అవినీతిపై విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయములో రోడ్లను తవ్వి రోడ్డు వేస్తామని చెప్పి మధ్యలోనే వదిలేసారని మురుగు కాలువలు కూడా అలాగే వదిలేసారని వాటి పనులను చేపించడంలో అధికార పార్టీ పూర్తిగా విఫలం చెందినని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ యంత్రాంగం పూర్తిగా తమ ఇష్టారాజ్యం వచ్చినట్లు పనులు చేస్తున్నారని వీధి దీపాలు సరిగా వెలగడం లేదని, పారిశుద్ధం పడకేసిందని ప్రశ్నించే వారు లేకపోవడం వల్ల నగర కమీషనర్ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నా పట్టించుకునే నాథుడు లేదని అన్నారు. కోట్ల రూపాయలతో నిర్మించిన తీగల వంతెన పూర్తిగా దెబ్బతింటున్న అటువైపు కన్నెత్తి చూసే వారు లేరని రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని పేర్కొన్నారు.

ప్రతి ఆదివారం తీగల వంతెనపై ప్రజలు ఆహ్లాదకరంగా వినోదం పంచుకోవడం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు చేపడతామని, చెప్పిమాట తప్పారన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న ప్రత్యామ్నాయ చర్యలు కరీంనగర్ నగరంలో నేటికీ కమిషనర్ చేపట్టకపోవడం చూస్తుంటే ప్రజల పట్ల అధికారులకు, ప్రభుత్వానికి ఎంత చిత్త శుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు.

ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర అవుతున్న ఒక్క ఇల్లు కూడా ఇప్పటికీ కరీంనగర్ నగరంలో ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. నగరంలోచాలామందికి 200 యూనిట్ల ఫ్రీ కరెంటు బిల్లు అమలు కావడం లేదని,గ్యాస్ డబ్బులు బ్యాంకులో పడడం లేదని ఇది చాలా దుర్మార్గమని వెంటనే కరీంనగర్ నగరంలో ఇందిరమ్మ కమిటీలు వేసి ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని లేకుంటే ప్రజాగ్రహానికి కాంగ్రెస్ పార్టీ గురకక తప్పదని కసిరెడ్డి సురేందర్ రెడ్డి,పైడిపల్లి రాజు విమర్శించారు.

# ఊపిరి ఉన్నంత వరకూ ప్రజలకు సేవ చేస్తా

జన్మదిన వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి






**తిమ్మాపూర్,జూన్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఊపిరి ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తానని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. మంగళవారం తిమ్మాపూర్ మండలం అల్గునూరు లోని ఉన్నతి కన్వెషన్ లో పార్టీ శ్రేణుల మధ్య ఆయన జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తుద వరకు శ్రమిస్తానన్నారు.కష్టాల్లో వెన్నంటి ఉంటూ వస్తున్న పార్టీ క్యాడర్ ను కాపాడుకుంటానని, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానన్నారు.చివరి క్షణంలో మంత్రి పదవి రాకపోవడంపై డాక్టర్ కవ్వంపల్లి వ్యాఖ్యానిస్తూ పదవులు శాశ్వతం కాదని, అనుబంధాలే శాశ్వతమన్నారు. మంత్రి పదవి రాలేదని ఎవరూ నిరాశపడవద్దని, ప్రజల ప్రోత్సాహంతో ఆ ప్రయత్నాన్ని కొనసాగిస్తానని, ప్రయత్నించే వారికే విజయం సొంతమవుతుందన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసేందుకు తరలివచ్చిన ప్రజలకు,పార్టీ శ్రేణులకు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ జడ్పీటీసీ, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలన్న తపన గల వారికి పదవులు ముఖ్యం కాదన్నారు. డాక్టర్ గా, ఎమ్మెల్యేగా అందించిన సేవలతో కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ద్వావ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ కవ్వంపల్లికి మంత్రిపదవి రాకపోవడం బాధాకరమని, మంత్రిని చేసే బాధ్యత నియోజకవర్గ ప్రజలదేనన్నారు. ఈ వేడుకలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బండారి రమేశ్,నందగిరి రవీంద్రచారి, గోపగోని బస్వాగౌడ్, ముక్కిస రత్నాకర్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు పులి కృష్ణ, మర్రి ఓదెలు యాదవ్, చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, తమ్మనవేణి రమేశ్ బుధారపు శ్రీనివాస్, ఎస్. కొండల్ రావు, కొత్త తిరుపతిరెడ్డి,చింతల లక్ష్మారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, అలువాల కోటి, పసుల వెంకటి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, ఆకుల వెంకన్న,దూలం దేవేంద్ర, రేమిడి తిరుమల్ రెడ్డి,బండారి మల్లేశం, రాములు యాదవ్, ఎలకపల్లి సంపత్, పోలు రాము, రమేష్, మాచర్ల అంజయ్య గౌడ్, ఆశిక్ పాషా, గుజ్జుల రవీంద్ర రెడ్డి, దావు సంపత్ రెడ్డి,కే.మల్లేశం,కంది అశోక్ రెడ్డి, తుర్తి అరవింద్,సాయిరి దేవయ్య, గొల్లెన కొమురయ్య, కోంద్ర సురేశ్, కనకం అశోక్ తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ భూంరెడ్డి పార్టీవదేహానికి నివాళులర్పించిన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి.



**కరీంనగర్, జూన్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఉత్తర తెలంగాణ జిల్లాల పేదలకు వైద్యసేవలందించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ భూంరెడ్డి మరణం బాధాకరమని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం కరీంనగర్ లోని భూంరెడ్డి పార్థివ దేహానికి చాడ వెంకటరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.భూం రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు. డాక్టర్ భూంరెడ్డి వరంగల్ జిల్లాలో పుట్టి వైద్య విద్యనభ్యసించి కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ లో సర్జన్ గా వైద్య సేవలు అందించడానికి వచ్చి ఇక్కడే స్థిరపడి ఎంతోమంది పేదలకు వైద్య సేవలు అందించి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని,వైద్య వృత్తిలోకి వచ్చే ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచాడని,వైద్య పరంగా ప్రభుత్వ,ప్రైవేట్ కార్యక్రమాలలో పాలుపంచుకొని వైద్య వృత్తిపై,రోగులకు సేవలందించే విధానంపై అందరికీ వివరించేవాడని,వృతి పరంగా జాతీయ,రాష్ట్ర స్థాయిలో ఎన్నో అవార్డులు అందుకున్నారని, ఐఎంఏ ను బలోపేతం చేసి జిల్లా, రాష్ట్ర,జాతీయ స్థాయిలో పనిచేశారని,ఆయన 80 ఏళ్ల వయస్సు దాటేంత వరకు కూడా వైద్య సేవలందించిన గొప్ప వైద్యులు భూం రెడ్డి అని,అలాంటి డాక్టర్ మృతి చెందడం బాధాకరమని వెంకటరెడ్డి అన్నారు. మృతదేహానికి నివాళ్లర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, బ్రామాండ్లపెల్లి యుగేందర్,బూడిద సదాశివ,నాయకులు చెంచల మురళి తదితరులు ఉన్నారు.

## అట్టహాసంగా కవ్వంపల్లి జన్మదిన వేడుకలు





**మానకొండూర్, జూన్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు మంగళవారం అల్గునూరు చౌరస్తాలో అట్టహాసంగా నిర్వహించారు. జిల్లా పార్టీ కార్యాలయం ఇందిర భవన్ కు వెళుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు అల్గునూరు చౌరస్తా వద్ద పార్టీ శ్రేణుల నుంచి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా క్రేన్ సహాయంతో గజమాలను ఎమ్మెల్యే మెడలో వేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన జన్మదిన పురస్కరించుకొని కేకును ఎమ్మెల్యే కట్ చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్సెల్ గౌడ్, పార్టీ జిల్లా కార్యాలయ ఇన్చార్జ్ గోపు మల్లారెడ్డి, నాయకులు తమ్మనవేణి రమేష్ యాదవ్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, ల బుదారపు శ్రీనివాస్, ఎస్ కొండల్ రావు, కొత్త తిరుపతిరెడ్డి, బండారి మల్లేశం, రాములు యాదవ్, ఎలకపల్లి సంపత్, చింతల లక్ష్మారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేష్, మాచర్ల అంజయ్య గౌడ్, గోగూరి నరసింహారెడ్డి,ఆశిక్ పాషా, గుజ్జుల రవీంద్ర రెడ్డి, దావు సంపత్ రెడ్డి,కే.మల్లేశం,కంది అశోక్ రెడ్డి, తుర్తి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



నూతనంగా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కని ప్రజాభవన్ లోని మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మంత్రి వాకిటి శ్రీహరి, డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్.

## మంత్రివర్యులకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ కార్యకర్తలు



**వెల్గటూర్, జూన్ 10( నీలగిరి ఎక్స్ ప్రెస్)** రాజరంపల్లె వద్ద మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి పెద్దఎత్తున స్వాగతం పలికిన ఉమ్మడి వెల్గటూర్ మరియు గొల్లపెల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.

## ధర్మపురి నరసింహ స్వామి ఆలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు..

-పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు..
-ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిసారి ఆలయంలో మంత్రి పూజలు,పట్టు వస్త్రాలు సమర్పణ



**ధర్మపురి, జూన్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం సాయంత్రం ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత మొట్టమొదటిసారిగా ఆలయానికి వచ్చిన మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దయ, నియోజకవర్గ ప్రజల ఆశీస్సుల వల్ల తనకు మంత్రి పదవి లభించిందన్నారు. ఈ పదవి ద్వారా పేదల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయబోనని పేర్కొన్నారు.

## కనీస వేతనం 25000 లకు పెంచాలని బీఎంస్ ధర్నా




**కరీంనగర్, జూన్ 10( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకుమంగళవారం రోజున కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి కి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పసుల శ్రవణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల జీవోలను వెంటనే సవరించి కార్మికుల కనీస వేతనం 25000 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు., భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నుండి అక్రమంగా నిధులు స్వాహా చేసిన వారిని శిక్షించి, బి ఓ సి బోర్డును ప్రక్షాళన చేసి కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు. అదే విధంగా ఈపీఎఫ్ 95 కనీస పెన్షన్ 1000 నుండి రూపాయలు ఐదువేలకు పెంచాలని, మరియు అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటుచేసి ఈఎస్ఐ,పిఎఫ్ కల్పించాలని పేర్కొన్నారు కరీంనగర్ జిల్లా కేంద్రంలో వంద పడకలతో ఈస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేసి కార్మికులకు ఆధునిక వైద్యం అందించాలని పేర్కొన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న 12 000వేల రూపాయలు వెంటనే చెల్లించానని డిమాండ్ చేశారు లేని పక్షంలో కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున రాబోవు కాలంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి రేణిగుంట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 30 వరకు రేషన్ సరుకుల పంపిణీ

-3 నెలలకు ఒకేసారి రేషన్ పంపిణి
-కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్

**కరీంనగర్, జూన్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేస్తున్నందున ఈనెలాఖరు (30.06.2025) వరకు పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని, రేషన్ కార్డుదారులందరికీ బియ్యం పంపిణీ చేస్తామని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో వరదలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రభుత్వం జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన మూడు నెలల రేషన్ ఒకేసారి పంపిణీ చేస్తున్నదని అన్నారు. ప్రతి నెలా 15వ తేదీ వరకు రేషన్ సరుకులు ఇస్తారని, కానీ ఈ నెలలో మూడు నెలల బియ్యం పంపిణీ చేస్తున్నందున జూన్ 30 వరకు బియ్యం పంపిణీ చేస్తామని అన్నారు. ఆహార భద్రత కారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున మూడు నెలలకు ఉచితంగా బియ్యం ఇస్తామని, అంత్యోదయ కార్డుదారులకు నెలకు 35 కిలోల చొప్పున మూడు నెలల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. అన్నపూర్ణ కార్డుదారులకు నెలకు 10 కిలోల చొప్పున మూడు నెలలకు ఉచితంగా బియ్యం పంపిణీ ఉంటుందని పేర్కొన్నారు. అంత్యోదయ కార్డుదారులకు నెలకు ఒక కిలో చక్కెర చొప్పున మూడు నెలలకు పంపిణీ చేస్తామని, కిలోకు రూ. 13.50 కార్డుదారులు చెల్లించాలని అడిషనల్ కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## హిందూ ధర్మాన్ని, సంస్కృతిని, సమాజాన్ని సంరక్షించిన వీరుడు చత్రపతి శివాజీ...

-చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం రోజున హిందూ సామ్రాజ్య దినోత్సవం...
-నేటి దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్న అనేకమంది నాయకులకు శివాజీయే ఆదర్శం..
-ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముక్ జిన్నా సత్యనారాయణ రెడ్డి



**కరీంనగర్, జూన్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హిందూ ధర్మాన్ని, హిందూ సంస్కృతిని , హిందూ సమాజాన్ని సంరక్షించిన వారిలో అగ్రగన్యుడిగా పేరు గాంచిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని, క్షత్రియ రాజులందరికీ అధిపతిగా శివాజీ నీ కీర్తించారని , ఆ క్రమంలోనే చత్రపతి బిరుదులు ప్రధానం చేశారని , చక్రవర్తి అయిన శివాజీ మహారాజ్ పట్టాభి శక్తుడైన జేష్ట శుద్ధ త్రయోదశి నాడు హిందూ సామ్రాజ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముక్ జిన్నా సత్యనారాయణ రెడ్డి తెలిపారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరీంనగర్ నగర శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని వైశ్య భవన్లో హిందూ సామ్రాజ్య దినోత్సవం ప్రోగ్రాం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య వక్త హాజరైన ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక దినోత్సవాన్ని హిందూ సామ్రాజ్య దినోత్సవం గా ఎందుకు జరుపుకుంటున్నామో తెలుసుకోవాలంటే ప్రతి ఒక్కరికి శివాజీ పట్టాభిషేకానికి ముందు, తర్వాత చరిత్ర తెలియాలన్నారు. మొగలులు, నిజాములు, ఆదిల్ షా ల పాలన లో భారతీయులు , ప్రత్యేకించి హిందువులు మహిళల అత్యాచారాలు, భయంకరమైన ఊచకోతలను, విధ్వంసాలను చవిచూశారని తెలిపారు. బలవంతపు మతమార్పిడులు, వనరుల దోపి డి , భూముల ఆక్రమణ, దేవాలయాల ధ్వంసం , సాంస్కృతిక స్థలాల విధ్వంసం, ఇస్లామిక్ షారియా చట్టం అమలు అప్పటి భారత దేశంలో ఎక్కడ చూసినా సర్వసాధారణ మై పోయిన దృశ్యాలేనన్నారు. భారతదేశంలోని అత్యధిక భూభాగం దురాక్రమణదారుల చేతిలోకి వెళ్లిపోయి , హిందువులు సమస్తం కోల్పోయిన సందర్భమది . తమ సామర్థ్యం, తమ బలం , తమ ధర్మ మార్గం అన్నింటి పైన నమ్మకం కోల్పోయిన హిందువులలో ఆత్మస్థైర్యాన్ని నింపిన ఏకైక నాయకుడు చత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు. హిందూ అస్తిత్వం తుడిచిపెట్టుకుపోతుందన్న దశలో శివాజీ




నేతృత్వంలో మరాఠా సామ్రాజ్యం నిలబడిందన్నారు. బలమైన శత్రువులను సైతం ఓడించి హిందువు నిలబడగలడు చత్రపతిగా సామ్రాజ్యాన్ని , పరిపాలించగలడు అని శివాజీ నిరూపించారని తెలిపారు. ముస్లిం దురాక్రమణదారుల పాలనను అంతం చేసి , హిందూ సామ్రాజ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా శివాజీ మహారాజ్ స్థాపించిన సామ్రాజ్యపు లక్ష్యం కొనసాగిందన్నారు. భారత చరిత్రను ఇస్లామికరించే ప్రయత్నాన్ని తిరగరాసింది శివాజీ యే న న్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ హిందువుల ఆత్మగౌరావా న్ని, సంస్కృతిని పునరుద్ధరించారని తెలిపారు. ఏ దేశం నుంచైనా దాని సాంస్కృతిని , ధర్మాన్ని తొలగించడం సాధ్యం కాదని , ఆత్మగౌరవాన్ని తొలగించడం అసాధ్యమన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ మనకు నేర్పింది ఏమిటంటే. విదేశీ దురాక్రమ దారులు మన ఆత్మగౌరం మీద దాడి చేస్తే మనం కచ్చితంగా స్పందించాలి , బానిసత్వపు సంకెళ్లను తుడిచివేయాలి, మన ఆత్మ గౌరవాన్ని పునరుద్ధరించుకోవాలి. అందుకే శివాజీ మహారాజ్ మనకు ఆదర్శం , హిందూ ధర్మాన్ని పరిరక్షించడానికి తను చేసిన కృషి వల్లనే ఆయన మనకు ఎప్పుడూ గుర్తుండిపోతారని తెలిపారు. శివాజీ అంటే పరాక్రమం, వీరత్వం , యోజన , ధర్మబద్ధ పరిపాలన, సాహసం , దైర్యం, శక్తి , బుద్ధి, అసాధారణ నాయకత్వమన్నారు.శివాజీ తను జీవించి ఉన్న కాలం లోని అనేకమంది వీరులకు సాటి రాజులకు ప్రేరణ, అది నేటికీ కూడా అనేక దేశాల వారికి శివాజీ ఆదర్శం, అది వియత్నాం లాంటి దేశాలకు కావచ్చు లేదా ఇజ్రాయిల్ లాంటి దేశాలకు కావచ్చు అన్నారు. శివాజీ గొప్ప శిష్యుడుగా కూడా కనబడతారని, అతనికి మొదటి గురువు తన తల్లి అయిన జిజియా మాత, శారీరక రాజకీయ యుక్తులను నేర్చుకున్నవి దాదాబాయి కొండదేవ్ దగ్గర, ఆధ్యాత్మిక మైన విషయాలను సమర్థరామదాసు,భక్తతుకారం వద్ద నేర్చుకొని తన దైన శైలిలో హిందూ ధర్మానికి కొత్త జీవాన్ని ఇచ్చిన మహోన్నత వ్యక్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. కష్టపడి రాజ్యాన్ని కేవలం ఒక ధర్మకర్తగా కాషాయ ధ్వజానికి ప్రతినిధిగా పరిపాలన కొనసాగించి తనకంటూ ఏమి ఆలోచించని స్వార్థం లేని గొప్ప మహా నాయకుడు చత్రపతి శివాజీ. అని, సంపాదించుకున్న స్వరాజ్యాన్ని తన గురువైన సమర్థ రామదాసు చరనాల వద్ద తృణప్రాయంగా సమర్పించిన గొప్ప త్యాగమూర్తి శివాజీ అన్నారు . ప్రధానంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రతి ఏటా జరిపే ఆరు విశిష్ట పండుగలలో హిందూ సామ్రాజ్య దినోత్సవం కూడా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు..ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పారా ఒలింపిక్ పతక విజేత జాతీయ అవార్డు గ్రహీత వన్నెల అంజనా రెడ్డి మాట్లాడుతూ నేటి దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్న అనేకమంది నాయకులకు శివాజీయే ఆదర్శమని, మొన్న జరిగిన ఆపరేషన్ సింధూర్ వెనుక శివాజీ యుద్ధ రణ తంత్రమే దాగి ఉందన్నారు. ఈ ప్రోగ్రాం లో రాష్ట్రియ స్వయంసేవక్ సంఘ కరినగర్ విభాగ్ సహ సంఘచాలకులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, జిల్లా సంఘచాలక్ . సిఏ దుర్శెట్టి నిరంజనాచారి, నగర కార్యవాహ చామ మహేశ్వర్ మరియు ఇతర కార్యకర్తలు, నగర పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఒకరిని తొక్కేయానుకోవడం బలం కాదు బలహీనతే


మంత్రిపదవిని అడ్డుకున్నోళ్లపై ఎమ్మెల్యే కవ్వంపల్లి సతీమణి డా.అనూరాధ పరోక్ష విమర్శ



**అల్గునూరు, జూన్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఒకరిని తొక్కేయాలనుకోవడం వారి బలహీనతే తప్ప బలం ఎంతమాత్రం కాదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సతీమణి డాక్టర్ అనూరాధ అన్నారు. మంగళవారం అల్గునూరులోని ఉన్నతి కన్వెక్షన్ లో ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ జన్మదిన వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఆమె పాల్గొన్నారు.
ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి అనురాధ మాట్లాడుతూ కవ్వంపల్లి కుటుంబానికి బాధలు కొత్తేమీ కాదని, ఎన్నో ఆటుపోట్లు, అవరోధాలను అధిగమిస్తూ ఈ స్థితికి వచ్చామన్నారు. కాలం కలిసొస్తే కవ్వంపల్లి మంత్రి అయ్యే వారని, ఇదే జరిగి ఉంటే ఈ వేడుక మరింత వైభవోపేతంగా జరిగేదంటూ ఆమే భావోద్రేకానికి గురయ్యారు. ఒక వ్యక్తిని ఎదగకుండా తొక్కేయాలనుకోవడం బలం కాదని, అది వారి బలహీనతే అవుతుందనే విషయాన్ని గ్రహించుకోవాలని ఆమె కవ్వంపల్లికి మంత్రిపదవి రాకుండా అడ్డపడ్డ వ్యక్తులు,శక్తులపై పరోక్ష విమర్శ చేశారు. భూమిలో కమ్మేసిన పుడమికి విత్తు భయపడితే ఆ భూమినే చీల్చుకుంటూ మొక్కై మొలిచేది కాదని ఆమె సందర్భోచితంగా చెప్పారు. కారుమబ్బుల వల్ల సూర్యకాంతిని కొంత సేపు మాత్రమే ఆపవచ్చని, శాశ్వతంగా అడ్డుకోవడం కారుమబ్బులకు సాధ్యం కాదన్నారు. ప్రజాభిమానంతో ఎదిగే వారిని ఎవరూ అణచివేయలేరని ఆమె స్పష్టం చేశారు. ప్రజలు చూపుతున్న ప్రేమ, ఆదరాభిమానాలు, నమ్మకం,అండతోనే అవరోధాలను అధిగమిస్తూ కవ్వంపల్లి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారని డాక్టర్ అనూరాధ చెప్పారు. డాక్టర్ కవ్వంపల్లి రాజకీయాల్లోకి రావడం తనకు ఏమాత్రం ఇష్టం ఉండేది కాదన్నారు. రాజకీయ రంగప్రవేశం చేశాక అవకాశాలు రాలేక అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చిందని, ప్రత్యర్థులు దుష్ప్రచారాలు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారని, అయినా క్లిష్టపరిస్థితుల్లో మా వెన్నంటే ఉంటూ వచ్చారని ఆమె గుర్తు చేశారు. అలాంటి ప్రజల కోసం, కార్యకర్తల కోసం మరింత సేవ చేయాల్సిన అవసరం ఉందని డాక్టర్ అనూరాధ పేర్కొన్నారు.

## రకరకాల డ్రోన్లు, మిస్సైళ్లతో రష్యా దాడి

**కీవ్ -జూన్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉక్రెయిన్‌పై మంగళవారం రష్యా దాడి చేసింది. రకరకాల డ్రోన్లు, మిస్సైళ్లతో అటాక్ చేసింది. కీవ్‌లోని రెసిడెన్షియల్ ప్రాంతాలతో పాటు ఒడిసా నగరంలోని మెటర్నిటీ ఆస్పత్రిని టార్గెట్ చేశారు. రష్యా తన అటాక్ సమయంలో 315 షాహిద్ టైప్ యూఏవీలను, డెకాయ్ డ్రోన్లు, రెండు కేఎన్-23 బాలిస్టిక్ మిస్సైళ్లు, అయిదు ఇస్కాండర్ కే క్రూయిజ్ మిస్సైళ్లను వాడింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌నే ప్రధానంగా టార్గెట్ చేశారు.



అటాక్ తర్వాత అనేక జిల్లాల్లో ఎమర్జెన్సీ సర్వీసులు

నిర్వహిస్తున్నామని కీవ్ మేయర్ విటాలీ క్లిచ్‌కో తెలిపారు.మంగళవారం ఉదయం కీవ్ అధికారులు స్థానిక ప్రజలకు వార్నింగ్ ఇచ్చారు. ఒడిసా పట్టణంపై కూడా మంగళవారం భీకర దాడులు జరిగాయి. రష్యాకు చెందిన వైమానిక టార్గెట్లను నిర్వీర్యం చేశామని, 322 టార్గెట్లలో 284 కూల్చినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం పేర్కొన్నది. కీవ్, ఒడిసా, డినిప్రో, చెర్నిహైవ్ ప్రాంతాలపై అతిపెద్ద దాడి జరిగినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తెలిపారు.

# నాణ్యమైన విద్యా హామీ ఇస్తున్నాం






**-తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ**

**-టిఆర్టిఎఫ్ బడిబాట ర్యాలీ....**

**రాజన్న సిరిసిల్ల, జూన్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ర్యాలీని ఘనంగా నిర్వహించారు. టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ, ప్రసాద్ గౌడ్, బోయన్న గారి నారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ ర్యాలీని ప్రారంభిస్తూ ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ పాఠశాలలో కంప్యూటర్ విద్య, ఏఐ ఆధారిత విద్య, డిజిటల్ విద్యను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అందిస్తుందని, మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపండి తరగతిగది సామర్థ్యాన్ని విద్యా హామీగా మేము ఇస్తున్నాం అని చెప్పి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని, అనేక సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తున్నందున వాటిని ఉపయోగించుకోవాల ని ప్రజలకు పిలుపునిచ్చారు.
ఒత్తిడి లేని విద్య, పౌష్టికాహారం ప్రభుత్వ పాఠశాలలతోనే సాకారం అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర టీచర్ పక్షాన రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను చైతన్య పరచడం ద్వారా, ప్రభుత్వ విద్యను వారికి అందుబాటులో తెచ్చేందుకు, ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు, ప్రభుత్వ బడులను సమాజానికి దగ్గర చేసేందుకు, పాఠశాలల్లోని వివిధ కార్యక్రమాల్లో సమాజాన్ని అనుసంధానం చేయడం, తదితర అంశాలుగా ఈ బడిబాట విద్య ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.
బైక్ ర్యాలీ జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ నుండి బయలుదేరి కొత్త బస్టాండ్ తెలంగాణ తల్లి విగ్రహం నుండి, నేతన్న విగ్రహం ద్వారా, అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ చౌరస్తా వరకు సాగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, రాష్ట్ర మెంబర్షిప్ కన్వీనర్ సుంకిశీల ప్రభాకర్ రావు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, ప్రధానోపాధ్యాయుల సంఘ అధ్యక్షులు మోతిలాల్, టిఆర్టిఎఫ్ నాయకులు పోతుగంటి రమేష్, మహేషుని లక్ష్మీనారాయణ, గోలీ రాధాకిషన్, ముత్తయ్య గారి నాగరాజు, జిల్లెల్ల శ్రీనివాస్ గౌడ్, ఇప్పకాయల ప్రకాష్, రాజశేఖర్, దేవేందర్, పప్పుల శ్రీనివాస్ సామల రాములు, కుమారస్వామి, పులి ప్రవీణ్ కుమార్, కోల వినయ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు బాలఎల్లయ్య, కొమురయ్య, సుల్తాన్ రాజు, బూట్ల శ్రీనివాస్, జె శ్రీనివాస్ రావు, మామిడాల రమేష్, మొదలగు వారు 50 బైక్ లతో ర్యాలీ నిర్వహించారు.


## ఘనంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ జన్మదినోత్సవం




**కరీంనగర్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ జన్మదినోత్సవం సందర్భంగా వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం వీరబ్రహ్మేంద్ర ఆనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షులు జిల్లా జగదీష్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు జిల్లా రజిత, జోనల్ చైర్పర్సన్ ఉమాదేవి, జనరల్ సెక్రటరీ సుద్దాల వెంకటేష్, సామ లక్ష్మణ్ ,రూప శ్రీ, మాడిశెట్టి గోపాల్, బొడ్ల శ్రవణ్ మరియు క్లబ్ మెంబర్స్ పాల్గొనడం జరిగింది.

## దేశంలో తగ్గుతున్న పేదరికం..

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక**



**న్యూఢిల్లీ -జూన్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** దేశంలో పేదరికం క్రమంగా తగ్గుతోందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజా నివేదిక స్పష్టం చేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 5.3 శాతంగా ఉన్న పేదరికం.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 4.6 శాతానికి తగ్గిందని ఎస్బీఐ తన రిపోర్టులో తెలిపింది. దేశంలో పేదరికం విషయంలో ఎస్బీఐ నివేదిక, ప్రపంచ బ్యాంక్ నివేదిక దాదాపు ఒకే విధంగా ఉన్నాయి.ప్రపంచ బ్యాంక్ కూడా దేశంలో పేదరికం క్రమంగా తగ్గుతోంది. 2023లో 5.3 శాతంగా ఉన్న పేదరికం ఇప్పుడు 4.6 శాతానికి తగ్గిందని తెలిపింది. పేదరిక నిర్మూలనలో దేశం పురోగతి సాధిస్తున్నదనడానికి ఇది నిదర్శనమని ఎస్బీఐ పేర్కొంది. 2011-12 ఆర్థిక సంవత్సరంలో దేశంలో పేదరికం 27.1 శాతంగా ఉండెనని ఎస్బీఐ తన రిపోర్టులో పేర్కొంది. ఇదిలావుంటే ప్రపంచ బ్యాంక్ ఇటీవల గ్లోబల్ పావర్టీ లైన్‌ను సవరించింది. గతంలో రోజుకు 2.15 అమెరికా డాలర్ల కంటే తక్కువ సంపాదన ఉన్నవారిని పేదలుగా పరిగణించగా.. ఇప్పుడు దాన్ని మూడు డాలర్లకు పెంచింది. అంటే రోజుకు రూ.260 కంటే తక్కువ సంపాదన కలిగి వారిని పేదలుగా పరిగణలోకి తీసుకుంది. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం.. 2011-12లో దేశంలోని మొత్తం నిరుపేదల్లో 65 శాతం మంది కేవలం ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోనే ఉన్నారు. 2011-12లో రూరల్ ఇండియాలో 18.4 శాతం నిరుపేదరికం ఉండగా.. 2022-23లో అది 2.8 శాతానికి తగ్గింది. అదేవిధంగా 2011-12లో అర్బన్ ఇండియాలో 10.7 శాతం నిరుపేదరికం ఉండగా.. 2022-23 నాటికి అది 1.1 శాతానికి దిగివచ్చింది.

## రానున్న మూడు రోజులు తీవ్ర వేడి గాలులు..

**ఢిల్లీకి ఐఎండీ రెడ్ అలర్ట్**



**న్యూఢిల్లీ జూన్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** దేశ రాజధాని ఢిల్లీకి వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రానున్న మూడు రోజులు రాజధానిలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని తెలిపింది. గురువారం వరకూ వేడిగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని హెచ్చరించింది. ఉష్ణోగ్రతలు 44 నుంచి 45 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. అయితే, సాయంత్రం సమయంలో వాతావరణం చల్లబడుతుందని తెలిపింది. వారాంతంలో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది.కాగా, సోమవారం ఢిల్లీలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. సఫ్దర్‌జంగ్‌లో 43.4 డిగ్రీల సెల్సియస్, పాలెంలో 44.3 డిగ్రీల సెల్సియస్, లోధి రోడ్డులో 43.3 డిగ్రీల సెల్సియస్, రిడ్జ్‌లో 44.9 డిగ్రీలు, అయా నగర్‌లో 45.3 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో నిన్న రాజధానిలో ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

## కాచిగూడ రైల్వే స్టేషన్ విద్యుదీకరణ ప్రారంభోత్సవం



**కాచిగూడ, జూన్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి చేతుల మీదుగా కాచిగూడ రైల్వే స్టేషన్ నూతన విద్యుదీకరణ పనులు జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బీజేపీ సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్ పాల్గొన్నారు.

## సాయుధ దళాలను ప్రశంసిస్తూ బెంగాల్ అసెంబ్లీ తీర్మానం



**హైదరాబాద్ జూన్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పహెల్గాం ఉగ్రదాడి జరిగిందని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు.మంగళవారం ఆమె రాష్ట్ర అసెంబ్లీలో ప్రసంగించారు. దాడి జరిగిన ప్రదేశంలో భద్రతా సిబ్బంది ఎందుకు లేరని ప్రశ్నించారు. సాయుధ దళాల ధైర్య సాహసాలను సైతం కేంద్రం రాజకీయం చేయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. దేశ ప్రజలకు భద్రత కల్పించడంలో బీజేపీ తీవ్రంగా విఫలమైందన్నారు. భద్రత కల్పించడంలో విఫలమైందున ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులు ఎక్కడి నుంచి వచ్చారు? వారికి ఆయుధాలు ఎలా వచ్చాయి? ఇంకా ఎవరినీ ఎందుకు పట్టుకోలేదు? అని ప్రశ్నించారు.రెండు దేశాల మధ్య సైనిక ఘర్షణ జరిగిన సమయంలో పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్ తన ఆధీనంలోకి తీసుకునే అవకాశం కలిగిందన్నారు. ఈ మేరకు రాష్ట్ర అసెంబ్లీలో సాయుధ దళాలను ప్రశంసిస్తూ అధికార తృణమూల్ కాంగ్రెస్ (TMC) ఓ తీర్మానాన్ని ఆమోదించింది.


## కర్నాటకలో మరోసారి కులగణన సర్వే



**కర్ణాటక -జూన్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కులగణనతోనే సామాజిక న్యాయం సాధ్యమని పలు రాష్ట్ర ప్రభుత్వాలు కులగణను చేపడుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటకలో పూర్తైంది. మరోసారి కులగణన సర్వే నిర్వహించాలని కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం ఆదేశించిందని ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ఇవాళ తెలిపారు. రాష్ట్రంలో మరోసారి కులగణన చేయనున్నట్లు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ప్రకటించారు. విమర్శలకు తావు లేకుండా కులగణన చేపట్టాలని కాంగ్రెస్ హైకమాండ్ సూచించినట్లు తెలిపారు.జూన్ 12న కర్ణాటక మంత్రి వర్గం ప్రత్యేకంగా సమావేశం కానుందని ఆయన తెలిపారు. కాగా, కర్ణాటకలో 2015లోనే అప్పటి ప్రభుత్వం కుల గణన జరిపింది. హెచ్ కాంతారాజ్ నేతృత్వంలో కర్ణాటక రాష్ట్ర బీసీ కమిషన్ ఈ సర్వేను నిర్వహించింది. ఆ సమయంలో కోటి 35 లక్షల ఇళ్లను సర్వే చేశారు. 51 ప్రమాణాల ఆధారంగా 5.98 కోట్ల మంది డాటాను సేకరించారు. అయితే.. రాజకీయపరమైన కారణాలు, ఇతర కారణాల దృష్ట్యా ఆ నివేదికను సీల్డ్ కవర్‌లోనే ఉంచారు.

## భారత్-మయన్మార్ సరిహద్దుల్లో వరుస భూకంపాలు..

**-36 గంటల్లో ఏకంగా..**



**న్యూఢిల్లీ -జూన్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** భారత్-మయన్మార్ సరిహద్దుల్లో వరుస భూకంపాలు సంభవించాయి. గత 36 గంటల్లో ఏకంగా ఆరుసార్లు భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.8 నుంచి 4.5 మధ్య నమోదైంది. చివరిసారిగా మంగళవారం ఉదయం 11:21 గంటల సమయంలో 4.3 తీవ్రతతో భూమి కంపించింది. ఈ ప్రకంపనల ధాటికి ఈశాన్య రాష్ట్రం మణిపూర్ లోనూ భూమి కంపించింది. వరుస భూ ప్రకంపనలతో సరిహద్దు ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే, ప్రకంపనలు స్వల్ప స్థాయిలోనే ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు.కాగా, ఈ ఏడాది మార్చి 28న మయన్మార్‌లో భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. రిక్టరు స్కేలుపై 7.7 తీవ్రతతో భూమి కంపించింది. ఈ శక్తిమంతమైన భూకంపం ధాటికి భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. మయన్మార్ అధికారుల ప్రకారం.. ఈ విపత్తులో దాదాపు 4 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. ఈ భూకంపం ధాటికి పొరుగున ఉన్న థాయ్‌లాండ్‌లోనూ ప్రకంపనలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ రెడ్ క్రాస్ అండ్ రెడ్ క్రెసెంట్ సొసైటీస్ (IFRC) ప్రకారం.. ఈ ప్రకృతి విపత్తు కారణంగా దాదాపు 200,000 మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఇక మధ్య మయన్మార్‌లోని కొన్ని ప్రాంతాలు ప్రతిరోజూ కుదుపులకు గురవుతున్నాయి.